సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 17, మార్చి 2025 పేజీలు - 8


## చాముండేశ్వర సంతోషి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలో 11వార్డులో గల చాముండేశ్వర సంతోషి మాతకు రంగనాయక స్వామి వారి దేవాలయం నుండి సారే సమర్పించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మవారికి సారే సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో సాగు, తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చర్యలు

### రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ వేసవిలో నల్గొండ జిల్లాలో సాగు, తాగునీరూ, విద్యుత్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్తు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదు నుండే ఏర్పాట్లు చేసుకోవాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కాగా వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు, ఏఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకురాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో ఫోన్‌లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి సమ్మతించారు. నెలలోపు ఈ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో సనారకం ధాన్యాన్ని మిగతా 2లో

### ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియాలో

# విస్తృత ప్రచారం చేయాలి

### తనకు ఎలాంటి వ్యాపారాలు లేవు

### ప్రజల కోసం పార్టీ కోసం రోజుకు

### 16 గంటలు పని చేస్తున్నాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాలను పార్టీ కార్యకర్తలకు ప్రజలకు చేరవేసేందుకు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచార నిర్వహించాలని భారీ నీటిపారుదల పౌరసరపాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోదాడ హుజూర్‌నగర్ పరిధిలోని సోషల్ మీడియా కన్వీనర్లతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సోషల్ మీడియాలో చురుకుగా పనిచేసే వారికి గుర్తింపుని ఇస్తామని తెలిపారు. 6 లక్షల జనాభాకు ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలు చేరువ కావాలన్నారు. అలా చేయకుండా తన ముందు నటించే వారు ఎవరైనా ఉంటే వారి ముందు తాను కూడా అదే విధంగా ఉంటానని హెచ్చరించారు. సాగర్లో నీళ్ల కొరత ఉందని గత ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను మిగతా 2లో

# చివరి సాగు భూములకు నీరు అందిస్తాం..

### ఈ నెల 28 నాలుగు లిఫ్టుల పనులకు శంకుస్థాపన...

### రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### రోడ్లు భవనాలు,సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కనగల్, మేజర్‌న్యూస్ ః చివరి ఆయాకట్టు వరకు రైతులకు సాగునీరు అందిస్తామని రోడ్లు భవనాలు, సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కనగల్ మైలా సముద్రం చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలా సముద్రం చెరువు ఆయాక ట్టు కింద ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని, రైతులు ఎవ్వరు ఆదైర్యపడవద్దని అన్నారు. చెరవు మరమ్మతులకు నిధులను కేటాయించి కట్టపై సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతామన్నారు.కనగల్ చెరవుకు రెండు తూముల నుంచి నీటి వృధా అవకుండా అధికారుల పర్యవేక్ష తప్పని సరిగా ఉండాలన్నారు.వేసివి దృష్ట్యా నీటి నిల్వవ ఉంచుకునేందుకు రైతులు అధికారులకు సహకరించాలని సూచించారు. డి-25 ప్రధాన కాలువ ద్వార వచ్చే 6ఎల్‌ఆర్ కాలువను పరిశీలించి రైతులు కాలువలకు గండ్లు పెట్టడం,మోటర్లు బిగించివద్దన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వలన మైల సముద్రంను ఎండబెట్టిందన్నారు. ఈ సంవత్సరం చెరువులో 80శాతం నీటి నిల్వ ఉందన్నారు.ఈ సంవత్సరం ఏఎమ్మార్పీ కాలువల మరమ్మతులకు తన స్వంత నిధులు రూ.90లక్షలతో చేపట్టమన్నారు.ఈ నెల 28 నర్సింగుభట్ల, కనగల్ మండలంలోని పొనుగోడు,కంచనపల్లి,బక్కసాయికుంట,లిఫ్టులకు రూ.74కోట్ల నిధులతో పనులకు శంకుస్థాప చేయనున్నట్లు వివరించారు. కావుల లైనింగ్ పనులు, డీస్ట్రీబ్యూటర్లుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవన్, నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డి,డిపిఓ వెంకయ్య,తహాసీల్దారు, పద్మ, ఎంపీడీవో జయరాం,ఇరిగేష్ డీఈఈ సురేష్, జేఈఈ ప్రియాంక, మండల పార్టీ అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్, మందడి రాంచంద్రారెడ్డి, బిక్షం యాదవ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు నర్సింగు కృష్ణయ్యగౌడ్,జిల్లా కిసాన్‌సెల్ కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి,నర్సింగు మరులీధర్‌గౌడ్, ఆర్టీఏ సభ్యులు రాజురెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కనగల్ జీపీ కార్యదర్శి వీరబాబు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా అంకుమాంబ తల్లి జాతర

### - అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

### - ఆకట్టుకున్న విద్యుత్ ప్రభలు, సంస్కృతిక కార్యక్రమాలు



అనంతగిరి, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని పాలవరం గ్రామంలో అంకమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఈ జాతరను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెల్లవారుజాము నుండి గ్రామంలో పండగ వాతావరణం కనిపిస్తుంది. మహిళలకు కోలాట పోటీలు ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల నుండి బంధువులు, పుట్టింటికి ఆడబిడ్డలు తరలి వచ్చి అంకమాంబ జాతరలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తుంది. కోలాటాల నడుమ మహిళలు బోనాలను ఎత్తుకొని అంకుమాంబ దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకుంటారు. అనంతరం సాయంత్రం సమయంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో జాతర కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మట్టపల్లి నరేష్, మట్టపల్లి రామకోటయ్య, కాశి గౌడ్, బెల్లంకొండ పరశురాములు, మట్టపల్లి ప్రభాకర్, రాజా, ఏడుకొండలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# పేద గిరిజన విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ అభినందనీయం

### తెలంగాణ బంజార ఎప్లాయిస్ సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ రాథోడ్



చివ్వేంల, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికలు, బాలుర హాస్టల్‌లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలకు పరీక్ష సామాగ్రి (ప్యాడ్లు, పెన్నులు) అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, ఆత్మకూర్ (ఎస్) మండల విద్యాధికారి పాతులోతు ధారాసింగ్ రాథోడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి పాఠశాలలో దాత బి.శివనాగులు నాయక్ రూ.35వేల ఆర్థికసాయంతో 500 మంది గిరిజన విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిటిడబ్ల్యూఓ శంకర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లోగిరిజన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘ్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల, బాలుర సంక్షేమ హాస్టల్ ఉన్న విద్యార్థులందరికి పరీక్ష సామాగ్రిని అందించేందుకు దాతలు ముందుకు రావడం హర్షణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు తావుర్యా నాయక్, సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్, ధరావత్ రవీందర్ నాయక్, లావుడ్యా చందులాల్ నాయక్, బి.రవి నాయక్, బి.రాజునాయక్, జి.దీప్ సింగ్, హాస్టల్ వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సిసి రోడ్ల శంకుస్థాపన



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామంలో రాష్ట్ర మంత్రి వర్యులు, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి మంజూరు చేసిన సీసీ రోడ్డును శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన లింగాల రాజు అనూష వివాహ మహోత్సవములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మోతె మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాంపాటి వెంకన్న, మోతె మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బొర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో సాగు, తాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రోత్సహించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు, అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, గ్రామాలలో ఎలాంటి కోతలు ఉండవద్దని, ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. జిల్లాలో అధికారులు అందరూ రాత్రి, పగలు కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం దాన్యం సేకరణ బాగా చేశారని అదే విధంగా రబిలో సైతం చేయాలని చెప్పారు. వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, 15 సబ్ స్టేషన్‌లకు శంకుస్థాపన ,మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపన, అలాగే ఇతర ముఖ్యమైన కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డిఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ, ఎస్ఎల్బీసీ హైలెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్తు, తదితర అంశాలపై వివరాలను మంత్రికి తెలియజేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మాజీమంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో మాజీమంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలతో ర్యాలీ తీసి బస్టాండ్ ఎదురుగా రోడ్డు పై దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. అసెంబ్లీలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు చేశారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి వెంటనే స్పీకర్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని కోరారు. కానుగు బాలరాజు గౌడ్ (యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు) బందారపు బిక్షపతి టౌన్ ప్రెసిడెంట్, చీర శ్రీశైలం (మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు) భరత్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్, ముక్కెర్ల మల్లేష్, నరేష్ (కాంగ్రెస్ నాయకుడు) బూడిద భాస్కర్, జాంగిర్, ఎమేందర్ గౌడ్, గుండు నరసింహ, పచ్చిమట్ల మనోజ్ గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే



గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పీసీసీ, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశానుసారం, ఆదివారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ విట్టల్ నాయక్, నెమిల కేదారి గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్ నేత, ఐరేని నవీన్, రంగా నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత ప్రచారం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏపీకి తరలిస్తున్న మాట్లాడకపోవడం వలన ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. సాగర్‌లో నీళ్లు ఎంత ఉంటే అంతవరకు ఇస్తామని తెలిపారు. తాను రోజు 16 గంట లు ప్రజల కోసం పార్టీ కోసంపని చేస్తున్నానని, తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని అన్నారు. పథకాలలో అర్హులకు అన్యాయం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యకర్తలు నాయకులు తప్పుడు పనులు చేయొద్దని సోషల్ మీడియాలోనూ తప్పులు పోస్టులు పెట్టవద్దని సూచించారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ ప్రజలు కార్యకర్తల కోసం అందుబాటులో ఉంటానని వచ్చిన సరే ఫోను ద్వారా అయినా సరే స్పందిస్తానని, ఫోన్ ద్వారా సమస్య తెలిపిన రాసుకొని పరిష్కరించి సమాచారం ఇస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రెండు నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, సోషల్ మీడియా శిక్షకులు పాల్గొన్నారు.

### ఎం.ఎల్.హెచ్.పిలకు ఉద్యోగ భద్రత కల్పించి

# రూ.44 వేల వేతనం ఇవ్వాలి

**- ఏఐటీయూసీలో చేరిన ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులు**

**- ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**




భువనగిరి, మేజర్‌న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో గత మూడు సంవత్సరాల నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్ స్థాయిలో ప్రజా నీకానికి వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎం.ఎల్.హెచ్.పి.)లకు రూ.44 వేల వేతనం తోపాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బి.విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కనీస వేతన చట్టం ప్రకారం జీతాలు అమలు చేయకుండా అతి తక్కువ జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. డ్యూటీ చార్ట్ ప్రకారం విధులు చేయించకుండా అనేక రకాల క్రింది స్థాయి పనులను వారిపై రుద్దుతూ పని భారాన్ని పెంచటం అన్యాయమని ఆయన తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. బిఎస్సి నర్సింగ్, జనరల్ నర్సింగ్, విద్యార్హతతో, డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చేయబడినటువంటి ఎం.ఎల్.హెచ్.పి ఉద్యోగులకు కనీస వేతనం రూ.44వేలు ఇవ్వవ లసి ఉండగా కేవలం 29 వేల జీతం మాత్రమే చెల్లిస్తూ అధిక పనిభారాన్ని వారిపై మోపుతూ అన్ని స్థాయిలో పనులు వారితో చేయించుకోవడం అన్యాయమన్నారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ ఎఐటి యూసి అండగా ఉండి పోరాటం నిర్వహిస్తుం దని తెలియజేశారు. ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరి మన రాష్ట్రంలో కూడా ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఐదు శాతం పర్ఫా ర్మెన్స్ బేసిడ్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, అధ్యక్షులుగా బి.విజయ, ఉపాధ్యక్షులుగా చైతన్య, లావణ్య, ప్రధాన కార్యదర్శి ఎం.జోష్నా సహాయ కార్యదర్శిగా అనూష అన్నపూర్ణ కోశాధికారిగా జ్యోతి, ముఖ్య సలహాదారులుగా బానోతు నెహ్రూ నాయక్, సలహాదారులుగా గోరేటి రాములు, సామల శోభన్ బాబు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌సియు సుజాత, మత్స్యగిరి, సుధాకర్, విజయ, రాములు, కృష్ణ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బజ్జూరి నరసింహ కుమారుని వివాహము శ్రీ ఎంఎస్‌గార్డెన్‌లో నిర్వహించారు. వివాహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బత్తుల శంకరయ్య, సాల్వేర్ అశోక్, గాదె పారిజాత, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ఎస్.కే.చాంద్, బత్తుల వెంకటేశం, మామిళ్ల అశోక్ బత్తిని మహేష్ నాంపల్లి లింగయ్య నాయకులు మారోజు అనంత చారి, మామిళ్ళ కుమార్, ఆవన గంటి నరసింహ, పులిపలుపుల వీరస్వామి, కళ్లెం స్వామి, మంద ఉదయ్, కర్రె శీను, నాగరాజు, అశోక్, మత్స్యగిరి, ప్రదీప్, శీను, మల్లయ్య పాల్గొన్నారు.



## వీధిలైట్లను ఏర్పాటు చేయాలి




భువనగిరి, మేజర్‌న్యూస్ : మూసీ జల కాలుష్యాన్ని నివారించి ప్రత్యమ్యంగా గోదావరి నది జలాల అందించాలని, గ్రామంలో ఇండ్ల మధ్యన ఉన్న కాలువను పైపులు వేసి పూడ్చి ప్రమాదాలను నివారించాలని, ఎక్కడికక్కడ గ్రామంలో పేరకుపోయినా చెత్తను తొలగించాలని, అన్ని వార్డులలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని, ఇండ్లు ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వాలని సిపిఎం పోరు బాటలో భాగంగా భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామ పర్యటన చేసి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదునూరి మల్లేశం, మాజీ మండల కార్యదర్శి బోల్లెపల్లి కుమార్, మాజీ నీటి సంఘం చైర్మన్ గునుగుంట్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల మల్లేష్, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శులు ఏదునూరి వెంకటేశం, కడారి కృష్ణ బొల్లెపల్లి స్వామి, ఎదునూరు జమ్మయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బాలనరసింహ, తోటకూర మల్లేశం ఎండి అఫ్జల్, బొల్లెపల్లి క్రాంతి, గంగనబోయిన రాజు, నాన్నపురం నాగయ్య, భీమయ్య, కృష్ణ, దామోదర్ రెడ్డి, అందే లక్ష్మయ్య, చేగురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

### తుంగతుర్తిలో ఎస్సీ వర్గీకరణ, బీసీ గణన అమలు పై

## ప్రభుత్వ కృతజ్ఞత బహిరంగ సభ





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఏబిసిడి వర్గీకరణ మరియు బి సి కులాల కుల గణన పూర్తి ఆమోదం తెలిపిన సందర్భంగా కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం కృతజ్ఞతా బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మందుల సామెల్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఈరోజు తెలంగాణ శాఖ మంత్రి నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ,వ్యవసాయ మరియు గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. నీటిపారుదల మరియు పౌరసరపరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ కమిషన్ బిల్లును బీసీ ఘనను నేటి రాష్ట్ర శాసనసభలో పాస్ చేసిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మా కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామెల్ వెంపటి పెద్ద చెరువును రిజర్వాయర్ నిమిత్తం, కరివిరాల కొత్తగూడెంలో 20వేల మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణానికి మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెవిటి చింతకుంట్ల వెంకన్న యాదవ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ పాల్గొన్నారు.

## గ్రూప్స్‌లో “సత్తాచాటిన” పాలకూరి వంశి

**– గ్రూప్ –2లో 269, గ్రూప్–3లో 159 ర్యాంక్**



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన పాలకూరి అంజయ్య పెద్ద కుమారుడు పాలకూరి వంశి తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్–2, 3లో ఉద్యోగాలు సాధించాడు. గ్రూప్–2లో స్టేట్ 269 ర్యాంక్, గ్రూప్–3లో స్టేట్159వ ర్యాంక్ సాధించి ఔరా అనిపించారు. వంశి ప్రతిరోజూ మునుగోడు శాఖ గ్రంథాలయానికి వెళ్లి పట్టుదలతో చదివి లక్ష్యసాధనకు శ్రమించి పోటీ పరీక్షల్లో పాల్గొని చక్కటి ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినాడు. ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించిన పాలకూరి వంశికి గ్రామస్తులు మండల వ్యాప్తంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

### దళిత స్పీకర్‌ని అవమానపర్చిన కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిని

## ఎమ్మెల్యే పదవుల నుండి భర్తరఫ్ చేయాలి

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : పీసీసీ ఆదేశాల మేరకు అసెంబ్లీలో స్పీకర్ పట్ల అగౌరవంగా, ఏకవచనంతో సంబోధిస్తూ రాజ్యాంగ బద్ధమైన పదివిలో ఉన్న స్పీకర్ గారిని గౌరవించకుండా బిఆర్ఎస్ శాసన సభ్యులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల ప్రవర్తిస్తున్న తీరును నిరసిస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ అధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది తదంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వారి శాసన సభ్యులు రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్ గారినీ అగౌరవపరుస్తూ దళితుల పట్ల దోర అహంకారం ప్రదసిస్తూ అవమనిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను అకారణంగా తొలగించారని, అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ, బీసీ కులగణన గురించీ ముఖ్యమైన చర్చలో పాల్గొనకుండా అణగారిన వర్గాల పట్ల విరి దుర్బిదిని ఎప్పటికపుడు వెలగక్కుతున్నారని, అనాడు దళితులకు ముఖ్యమంత్రి చేస్తానని ఆలాగే ముడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేశారని, అనాడు కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేతగా దళితా నేత భట్టి విక్రమర్కకి అవకాశం ఇస్తే ఎమ్మెల్యేలను సంతలో పశువులను కొన్నటు కోని ప్రధాన ప్రతిపక్షం లేకుండా చేశారని, మాజీ పార్లమెంటు స్పీకర్ మీరా కుమార్‌ను అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానించారని అలాగే అనాడు దళిత ఎమ్మెల్యే ఆయన సంపత్ కుమార్‌ను అకారణంగా అసెంబ్లీ నుండి సస్పెండ్ చేశారని ఎప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ వారి శాసనసభ్యులు తీరు మార్చుకోకపోతే దళితులు బిఆర్ఎస్ పార్టీ గోరి కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు ఎలగల రాజయ్య, ఐనాల మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, మాజీ ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంగాల బాలకృష్ణ, ఓబీసీ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది నిఖిల్ గౌడ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు సోన్నాయిల రఘు, సేవాదళ్ మందల అధ్యక్షులు పాముల రాజు, కిసాన్ సెల్ విశం రాజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు రమేష్, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్టి కన్వినర్ సురేష్ నాయక్, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, సుదర్శన్ గౌడ్ నాయకులు ధూప్ సింగ్ నాయక్, ఏరకాల వెంకటేష్ గౌడ్, బాలమల్లు యాదవ్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, నరేందర్ చాడ కర్ణకార్ రెడ్డి, మన్నె మహేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గురు శ్రీశైలం, శ్రీకాంత్ నాయక్, బాణోత్ మహేష్ గ్రమశాఖ అధ్యక్షులు హన్మంతు నాయక్, శ్రీనివాస్ నాయక్, సుధాకర్ నాయక్, కనకరాజు, బాలునాయక్, తరుణ్, యాదగిరి, వినోద్ నాయక్ పాల్గొన్నారు.



# డ్రగ్స్ వద్దు.. ప్రాణమే ముద్దు..

## తన వినూతన ప్రచారంతో యువతకు మేల్కొలుపు..

## యువతకు హితవు పలుకుతున్న ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్



నూతనకల్, మేజర్‌న్యూస్ : డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు, నో డ్రగ్స్- సేవ్ లైఫ్, మద్యపానం ధూమపానం, మాదకద్రవ్యాలు వాడటం ఆరోగ్యానికి హానికరం అంటూ కరపత్రాలను పంచుతూ మైక్ సెట్, ఫ్లెక్సీలతో, తన ఒంటిపై నల్ల దుస్తులను నిండుగా ధరిస్తూ దానిపై పుర్రె,ఎముకల చిత్రాలను ఏర్పాటుచేసి వినూతన ప్రచారాన్ని చేపట్టి యువతలో మార్పులు తీసుకురావడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉత్సవాలు, పండుగలు, వారపు సంతలు, ఊరేగింపులు జరుగుతున్న, రద్దీగా ఉన్న ప్రదేశాలకు వెళ్లి తన ప్రచారాన్ని నిర్వహిస్తూ యువతను మేల్కొల్పుతున్నాడు. అతను ఓ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త. ఆయనే మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న రాచకొండ ప్రభాకర్. ఆదివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో సంత జరుగుతున్న సమయంలో అక్కడికి చేరుకుని సంతలో ఉన్న యువకులందరికీ డ్రగ్స్, మత్తు పదార్థాల పై అవగాహన కలిగించే కరపత్రాలను పంచి పెడుతూ, యువతకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు తనవంతుగా ఈ ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. బావి భారత నిర్మాణానికి ఉపయోగపడాల్సిన యువత పెడదారి వైపు పయనిస్తున్నారని, వారిలో చైతన్యం తీసుకు రావడానికే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని, భారతీయుడైనందుకు భరతమాత రుణం తీర్చుకునేందుకు దేశంలో గల యువతను చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గం వైపు నడిచే ప్రయత్నం చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులను వేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ యువతలో చైతన్యం తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నందుకు తనకెంతో గర్వంగా ఉందని వారు తెలిపారు.

# మల్లెబోయిన వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి..



నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లెబోయిన వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అలుగునూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న మృతి చెందగా వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మిర్యాల మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న, అనంతుల శ్రీను, కనకటి పల్ల వెంకన్న, గునిగంటి వెంకన్న,ఇరుగు కిరణ్ కుమార్, కాస శంకర్, వెంకటమల్లు, యామగాని రమేష్, మండల సీనియర్ నాయకులు మేడిపల్లి అశోక్, సేవాదళ్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, అలుగునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి కుమార్, ఇటికాల కుశలవ, గుండగాని వెంకటయ్య,కోల శివ, వనం లింగయ్య, గుండాగాని సైదులు, కోల నరేష్, బంటు శ్రీను,కోల లింగయ్య, బంటు సత్యనారాయణ, రమేష్, ముత్తయ్య, నాగరాజు, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జంగిటి కమలాకర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



రాజపేట, మేజర్‌న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో జంగిటి కమలాకర్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ ప్రార్ధసారథి పర్యవేక్షణలో 'చేంజింగ్ అర్బన్ గవర్నెన్స్ ఇన్ ఇండియా' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి కమలాకర్ సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు ఆయనకు పీహెచ్ డీ పట్టాను ప్రధానం చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఓయూ జేఏసీ నేతగా ఉన్న కమలాకర్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా కీలక పాత్ర పోషించారు. మారుమూల గ్రామంలోని సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన కమలాకర్ ప్రాథమిక విద్యను తన సొంత గ్రామమైన రేబర్తిలో పూర్తిచేసి, డిగ్రీ సిద్దిపేట ప్రభుత్వ కళాశాలలో పూర్తిచేసి, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ, ఎల్.ఎల్.బి పూర్తి చేశాడు. కమలాకర్ అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో తన పరిశోధన పత్రాలను సమర్పించి,అవార్డులు, పురస్కారాలు అందుకున్నాడు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది ఉండదని కమలాకర్ నిరూపించాడు.ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, పరిశోధక విద్యార్థులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో మసీద్ ముస్లిం సోదరులు ఆదివారం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇస్తారు విందు ఏర్పాటు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు వివిధ రకాల పండ్లతో ఉపవాసం విరమించి చేశారు. రంజాన్ నెలకు విశేషం ప్రాధాన్యత ఉంది ముస్లిం సోదరులు దానధర్మాలు ప్రత్యేకంగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు నెలరోజుల పాటు కఠిన ఉపవాసం దీక్షలతో శరీరం ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వ పాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెప్తారు సూర్యోదయం సమయం సహార్ నుంచి సూర్యాస్తమయం సమయంలో జరిపే ఇఫ్తార్ వరకు పచ్చి మంచినీళ్లు సైతం తాగకుండా కట్టిన ఉపవాసం చేస్తారు ముస్లింలు పవిత్రంగా భావించు పవిత్ర ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలోనే ఆవిర్భవించందన్నారు. ప్రతి ముస్లిం సోదరులకు రంజాన్ పండగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. షేక్ మహబూబ్. షేక్ మమ్మద్, షేక్ ముజ్జీపు, షేక్ ఇమ్రాన్, షేక్ అప్సర్, షేక్ షఫీ, షేక్ అలీ, షేక్ మొహమ్మద్, షేక్ కాసిం, అక్బర్, షేక్ అమీర్, షేక్ ఫరీద్, షేక్ జావిద్, షేక్ ఫరీద్, షేక్ యాసీన్, (అజ్జు) షేక్ రఫీ, షేక్ ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** బారాస పార్టీ 26వ వార్డ్ ఇంఛార్జ్, యువజన నాయకుడు మహ్మద్ షాకీర్




ఆధ్వర్యంలో రంజాన్ ఒక్కపొద్దులో ఉన్న ముస్లిం సోదరులకు ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆచరిస్తున్నవారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ సోదరభావంతో కలిసిమెలిసీ జీవించేందుకు ఈ ఇఫ్తార్ విందులు దోహదం చేస్తాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ మైనారిటీలకు క్యాబినెట్‌లో సముచిత గౌరవం కల్పించారు. ప్రతి రంజాన్ మాసంలో ప్రభుత్వం తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఇఫ్తార్ - ఏ - దావత్‌లు ఏర్పాటు చేయడమేకాక రంజాన్ తోఫా ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. మతసామరస్యంతో కోదాడ పట్టణ ప్రజలంతా విరాజిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మాజీ ఎం.పి.టీ.సి. యండి.ఫయాజ్, మతగురువు ముఫ్తీ సాహెబ్, అబ్బు బకర్, కర్ల సుందర్ బాబు, యండీ ఇమ్రాన్ ఖాన్, చింతల లింగయ్య, షేక్ అబ్దుల్ అలీమ్, షేక్ నిస్సార్, షేక్ దస్తగిరి, చలిగంటి వెంకట్, జానీ ఆర్ట్స్, షేక్ యూసఫ్, షేక్ మీరా పాల్గొన్నారు.

# కీర్తిశేషులు ఎడవల్లి అశోక్ కుమార్ జ్ఞాపకార్థం చలివేంద్రం



భువనగిరి, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా స్థానిక హైదరాబాద్ చౌరస్తాయందు చలివేంద్రము (పర్మినెంట్) ప్రారంభించనయినది. పర్మినెంట్ చలివేంద్రము దాత కీర్తిశేషులు యెడవల్లి అశోక్ కుమార్ జ్ఞాపకార్థము వారి కుమారులు వినయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రదీప్ కుమార్, అనుదీప్ కుమార్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేయనైనది. తొలి రోజు మన సభ్యుడు వాసవియన్ సోమ కృష్ణమూర్తి చల్లని మజ్జిగ దాతగా సరఫరా చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి భువనగిరి టౌన్ ఎస్ఐ లక్ష్మీనారాయణ చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు. వారికి క్లబ్ తరపున సన్మానం చేయడం జరిగింది. చలివేంద్రం (పర్మినెంట్) దాత కుటుంబ సభ్యులకు సన్మానము చేయడము జరిగినది. రెడ్ క్రాస్ సంస్థ డైరెక్టర్ కుక్కుటపు చంద్రశేఖర్, మజ్జిగ దాత సోమ కృష్ణమూర్తికి మా క్లబ్ తరపున సన్మానం జరిపినాము అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య, సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్, రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్, జోనల్ చైర్మన్ పోకల సోమన్న, మాజీ సెక్రెటరీ బల్లి సోమశేఖర్, జైంట్ సెక్రటరీ ఎడవల్లి వినయ్ కుమార్, ఎడవెల్లి రంగయ్య, మాజీ ట్రెజరర్ సోమ బనారస్ మరియు కార్యవర్గ సభ్యులు జిల్లా విద్యాసాగర్ నాగిళ్ల సంతోష్ కుమార్, పబ్బ రామకృష్ణ రాజు, ముక్క శ్రీనివాస్, గార్లపాటి నాగరాజు కొడిత్యాల సతీష్, జిల్లా విద్యాసాగర్, హౌసింగ్ బోర్డ్ వాస్తవ్యులు మల్లేష్ తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# వెల్లంకిలో ఘనంగా శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఈదమ్మ అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవంలో అమ్మవారికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ వరికుప్పల బాబురావు, ఎడ్ల నరేందర్ రెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, వరికుప్పల శంకరయ్య, వరికుప్పల సత్తయ్య, వరికుప్పల శ్రీశైలం, వరికుప్పల గోవర్ధన్, వరికుప్పల మల్లేష్ వరికుప్పల విజయ్ వరికుప్పల శ్రీనివాస్ వరికుప్పల కాశీరాం వరికుప్పల భాస్కర్ పాశం సతీష్ రెడ్డి, ఈసం ప్రభాకర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్‌లోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2008-2009 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి తమ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నేడు ఉన్నత చదువులు చదువుకొని వ్యాపార వాణిజ్య సాఫ్ట్‌వేర్ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. ఉపాధ్యాయులు తమతో వ్యవహరించిన సందర్భాలను సంఘటనలను జ్ఞాపకం తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ హైస్కూల్ కరెస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి, వెంకట నారాయణ, రామలింగం, గోపాల్, కీర్తి, సైదులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో స్వామివారికి విశిష్ట కల్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కల్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## యువజన, విద్యా వ్యతిరేక విధానాల పై

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలి

### డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్




మునుగోడు, మేజర్‌న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన, విద్యా విధానాలకు వ్యతిరేకంగా తమ పాలన కొనసాగిస్తున్నాయని, ప్రభుత్వాలను భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని పోరాటాలకు సిద్ధం కావాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు. స్థానిక మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మునుగోడు మండల 9వ మహాసభలు కామ్రేడ్ యాసరాని శివ నగర్‌లో యాసరాని వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ అతి చిన్న వయసులో ఉరికంబాన్ని ఎక్కి స్వాతంత్రం కోసం ప్రాణాలు సైతం వదులుకున్నారని గుర్తు చేశారు. విద్య, వైద్యం, యువజన రంగాలకు రానున్న బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామ, మండలాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, సభలు నిర్వహించి యువతను మంచి మార్గంలో నడిచే విధంగా చెడు మార్గంలో ప్రయాణించకుండా దిశా నిర్దేశం చేయాలని ఈ మహాసభల్లో పిలుపునిచ్చారు. మండలంలోని స్థానిక సమస్యల మీద డివైఎఫ్ఐ పోరాటాల నిర్వహిస్తుందని భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని స్థానిక సమస్యలే ఎజెండాగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శిలు కట్టా లింగస్వామి, మిరియాల భరత్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు పగిల్ల పరమేష్, పగిళ్ల యాదయ్య, డివైఎఫ్ఐ మండల నాయకులు బొడ్డుపల్లి నరేష్, చెనగోని గణేష్, ఎండి సిద్దిక్, మలిగ శివ, లింగస్వామి, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలను

# క్యాబినెట్‌లో చర్చించి పరిష్కారానికి కృషి

- ఎంప్లాయిస్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది
- అప్పుల భారం ఎంత ఉన్న ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం
- 15 నెలల్లో 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర మా ప్రభుత్వానిది
- ఆటల పోటీల ప్రారంభంలో భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఉన్న విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వంలో క్యాబినెట్‌తో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో కోదాడ యూనిట్ సహకారంతో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల ఆటల పోటీలను మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులు విశ్రాంతి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన విధానాల వల్ల రాష్ట్రం ఎంతో అప్పుల్లో ఉన్నప్పటికీ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు. దానితోపాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో వెలుగు సంక్షేమ పథకాలు అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక ఉద్యోగం ఇవ్వలేదని తాము వచ్చాక 15 నెలల్లోని 57,000 ఉద్యోగాలు ఇచ్చామని అందులో 11 వేల ఉపాధ్యాయుల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హాయంలో పదేళ్లలో ఉద్యోగులకు ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లు లేవని, మా ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా ఇలాంటి రాజకీయ ప్రమేయాలు లేకుండా ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించామని తెలిపారు. తనకు సంబంధించిన ఇరిగేషన్ శాఖలోనూ పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ ఇచ్చినట్టు తెలిపారు. తాను పెన్షన్ లేని విశ్రాంత ఉద్యోగినేనని తెలిపారు. ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా మీ ఉత్తమ్ అన్నగా నేనున్నానని ఫోన్ కాల్‌తో స్పందిస్తానని అన్నారు. కోదాడలో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రావెళ్ల సీతారామయ్య చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ శాంత ఉద్యోగుల నిజమైన కోరికలను పరిష్కరించేందుకు మంత్రి ఉత్తమతో కలిసి ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా విశ్రాంత ఉద్యోగుల సమస్యల కోసం ఏ అవసరం ఉన్న తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌ను, ఎంపీ రఘువీర్ రెడ్డిని విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు విశ్రాంత ఉద్యోగుల సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రావెళ్ల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలిండియా సమైక్య ప్రధాన కార్యదర్శి సుధాకర్, దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, లింగయ్య, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కె బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మంచి బాటను విశ్రాంత ఉద్యోగులు చూపాలి

**కుటుంబ సభ్యుల ఎడబాటుకు విశ్రాంత ఉద్యోగుల కార్యక్రమాలు ఆటవిడుపు**

**విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు సమాజానికి ఎంతో అవసరం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్లు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతంలో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని, ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఆప్యాయత ప్రేమాభిమానాలు ఉన్న ఉద్యోగులు చదువుల రీత్యా పిల్లలు తమతో ఉండే పరిస్థితి లేదన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు.కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం, కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. సమాజానికి విద్య వైద్యంతో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వలనేది తన అభి ప్రాయం అన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. సమాజంలో విశ్రాంత ఊద్యోగుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. విశ్రాంత ఉద్యుగుల పై అభిమానంతో ఎన్ని పనులు ఉన్న వదులుకొని సమావేశానికి వచ్చానన్నారు. ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల శక్తి ని తక్కువ అంచనా వేస్తే ఎక్కడ ఉంటారో తెలుస నీ విశ్రాంత ఉద్యోగుల సలహాలు సూచ తప్పకుండా పరిగణ లోకి తీసుకుంటామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆల్ ఇండియా పెన్షర్స్ సమాఖ్య జనరల్ సెక్రటరీ డాక్టర్ సుధాకర్ విశ్రాంత ఉదోగుల హెల్త్ కార్డులు, పీఆర్సీ, డీఏలు, ఇతర సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనేపల్లి శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభిరెడ్డి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, మండల బాద్యులు ఉన్నారు.

# పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి**



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్విని యోగం చేసుకోవాలని, రామన్నపేట సహకార సంఘ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘంలో ఆదివారం ఆయ న మాట్లాడుతూ రుణమాఫీ అయిన అన్నదాతలకు కొత్త రుణాలు కొత్తగా కావలసినవారు కూడా ఈనెల 20వ తేదీ వరకు రుణాలు పొందాలని, అవసరం ఉన్న రైతులు గడువులోపు సరియైన పత్రాలు జతచేసి రుణాలు పొందాలని, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి అన్నారు.

# దుబ్బాక గ్రామ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు నిరసన దీక్ష




రామన్నపేట, మేజర్‌న్యూస్ : దుబ్బాక గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరిం చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో దీర్ఘకాళికంగా పేరుకుపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ దీక్షలో కూర్చున్న గ్రామ నాయకత్వానికి దండలు వేసి అనంతరం మాట్లాడుతూ గ్రామ పరిధిలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్ అందించి ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. ఆలాద్రి నుండి గ్రామ అంగన్వాడి కేందం వరకు రోడ్డు గుంతలమాయంగా మారిందన్నారు. వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని అన్నారు. దుబ్బాక నుండి జనంపల్లి వరకు బిటి రోడ్డు నిర్మించాలని, నీర్నెంల, కొత్తగూడెం, దుప్పల్లి రోడ్లని మెటల్ రోడ్లుగా మరమత్తు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్వాడి, డీలర్ పోస్టులను భర్తీ చేయాలని, నిరూపయోగంగా ఉన్న గోపాల మిత్ర భవనాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని అన్నారు.అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజి నిర్మాణం చేయాలన్నారు. మార్కెట్ యార్డుకు శాశ్వత స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బెల్టు షాపులను నియంత్రించి, రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు బిటి రోడ్డును పునఃనిర్మించి బస్సును పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. మండల ప్రజా సమస్యలపై జరిగే పాదయాత్రలో దుబ్బాక గ్రామ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెలతామని పరిష్కరించకుంటే ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకుడు నీల అయిలయ్య, మాజీ ఉప సర్పంచ్ మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్,సీనియర్ నాయకులు గట్టు నర్సింహా, గట్టు గోపయ్య, డి.వై.ఎఫ్.ఐ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు గుండాల అనీల్, గాదె రాజ్ కుమార్,శాఖ సహాయ కార్యదర్శి కంబాలపల్లి మత్యగిరి,గాదె పరమేష్,కంబాలపల్లి శ్రీశైలం,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, గట్టు మహేష్, కొమ్ము నాగరాజు, జ్యోతి బసు, శివ తదితరులు పాల్గొన్నారు.

# రెండు పూటలా పాఠశాలలు నడిపితే కఠిన చర్యలు

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలనుల్లంగించి ఎవరైనా రెండు పూటలు పాఠశాల నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. విద్యార్థుల సౌలభ్యం కోసం వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వము, విద్యాశాఖ ఈనెల 15వ తారీకు నుండి ఉదయం ఏడు గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఒక పూట మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినారు. అందుకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన తర్వాత నుండి మధ్యాహ్నం ఒంటిగంట నుండి 5 గంటల వరకు వారు తరగతుల నిర్వహించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఎవరు అతిక్రమించిన ఉన్నతాధికారుల చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు.

## హెచ్.ఎం.ఏ.టి నూతన పాలకమండలి ఎన్నిక ..

**▸▸ అధ్యక్షులుగా డాక్టర్ కె గోపాలకృష్ణ,**

**▸▸ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జి దుర్గాప్రసాద్ రావు ఏకగ్రీవ ఎన్నిక**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెచ్.ఎం.ఎ.టి(హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) భవనం , స్ట్రీట్ నం.1 , హిమాయత్ నగర్ లో ఆదివారం జరిగిన ద్వైవార్షిక సర్వ సభ్య సమావేశం లో నూతన పాలకమండలిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డా. కె.గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి గా డా. జి. దుర్గాప్రసాద్ రావు మరియు కోశాధికారి గా డా.వేణుగోపాల్ గౌరి ని వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా పాలక మండలి సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిలో డా.ఆనంద్ రావు మెంజి ,డా.మధు వారణాశి , డా. కె.యస్.గుప్త , డా. మాణిక్ ప్రభు , డా రాజశ్రీ షా ఉపాధ్యక్షులుగా , సాంకేతిక సలహాదారుడు గా డా.సి.వి.స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, డా. గౌతమ్ రాళ్ళబండి ఉన్నారు.డా.ఎస్.కె .వశిష్ట్ మరియు డా.జి.ఆర్.మోహన్ లు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి రాబోయే రెండేళ్లకు (2025 - 2027) ఎన్నికైన నూతన అభ్యర్థులను ప్రకటించారు.ఎన్నికైన అధ్యక్షుడు డా.గోపాలకృష్ణ మాట్లాడుతూ.. సభ్యులందరి సహకారంతో హెచ్.ఎం.ఎ. టి. కార్యక్రమాలను మరింత విస్తృత పరిచి , హోమియోపతి అభివృద్ధికి మరింత సమర్థవంతంగా కృషి చేస్తామన్నారు.

## పట్నంలో పాలమురు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలోని పట్నంలో పాలమూరు బిడ్డల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాసన్‌ఐకేర్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య, రక్త పరిక్షల శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 90 మందికి కంటి పరిక్షలు, రక్త పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు గోపాస్ రవీందర్, శ్రీధర్ పంతులు, కే. వెంకటేష్, గోపాస్ చంద్రశేఖర్, కురమయ్య, శ్రీరామ్, సంతోష్?, సాయి, వాసన్? ఐకేర్? సంస్థ సభ్యులు శివ బాలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ వీర మహిళలను సత్కరించిన ప్రేమకుమార్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ తెలంగాణ రాష్ట్ర వీర మహిళా విభాగ వీర మహిళలతో వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు , టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక , ప్రత్యేక అతిథులుగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం, దామోదర్ రెడ్డి ,సంపత్ నాయక్, వీర మహిళ శిరీష , హైకోర్టు అడ్వకేట్ యామిని చంద్రికలు హాజరై జనసేన వీర మహిళలను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో వీర మహిళలందరూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ప్రశ్నించాలని సూచించారు. ప్రజలకుఎల్లవేళలు అండగా నిలవాలని , ఆధునిక యుగంలో మహిళలు పురుషునిపై ఆధారపడే అవసరం లేకుండ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి అంశంలోను ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారని, పిల్లలను పెంచడంలోను, కుటుంబం నిర్మించడంలో ను , పెద్దల బాగోగులు చూసుకోవడంలోను పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళా శక్తి అసాధారణమైనదని ఆమె ఎక్కడ పని చేసినా ఆ ప్రదేశము భోగభాగ్యాలతో వర్థిల్లుతుందని తెలిపారు. మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి రాజకీయరంగాలతొ పాటు అన్ని రంగాలలో తగిన అవకాశాలు ఇవ్వాలని మహిళా దినోత్సవ సందర్భంగా భారతదేశ రాష్ట్రల ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో వీర మహిళా నాయకురాలు భాగ్యలక్ష్మి ,ముంతాజ్ , స్వప్న , శిరీష , గాలి అనిత , వెంకట లక్ష్మి , మల్లేశ్వరి ,ద్రాక్షయని, పుష్పలత వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## ఎమ్మార్పీ ద్వారా తిప్పర్తి మండలంలో

# చివరి భూములన్నింటికీ సాగునీటినందిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో

ఏఎంఆర్పి ద్వారా తిప్పర్తి మండలంలోని ఆయకట్టు చివరి భూములన్నింటికీ సాగునీటిని అందిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందువలన ఆయకట్టు చివరి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, మామిడాల పెద్ద చెరువును తనిఖీ చేశారు. అంతేగాక తిప్పర్తి మండలం మామిడాల చుట్టుపక్కల గ్రామాల్లో ఎంఆర్పి ద్వారా అందిస్తున్న సాగునీటి సరఫరాను తనిఖీ చేశారు. కాగా డి.40 ప్రధాన కాలువ కింది 11.ఎల్ మైనర్ కాలువ ద్వారా మామిడాల పెద్ద చెరువు నింపే క్రమంలో కాలువ తవ్వకానికి రైతు పురుషోత్తమ రావు అభ్యంతరం తెలుపగా ఈ విషయమై మంత్రి అధికారులతో నష్టపరిహారం వివరాలన్నింటినీ తెలుసుకున్న అనంతరం మామిడాల పెద్ద చెరువు నుండే నేరుగా పురుషోత్తమ రావు తో మాట్లాడి కెనాల్ తవ్వేందుకు సహకరించాలని, దానివల్ల చెరువు కింద ఉన్న సుమారు 160 నుండి 200 ఎకరాలకు సాగునీరు అందుతుందని కోరగా, అందుకు పురుషోత్తం రావు అంగీకారం తెలిపారు. రైతు అంగీకారం అనంతరం మంత్రి తక్షణమే ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ వెంటనే కాలువ తవ్వకం పూర్తిచేసి మామిడాల పెద్ద చెరువును నీటితో నింపాలని, తద్వారా చెరువుకింది ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు ఇవ్వాలని, ఎట్టి పరిస్థితులలో రైతుల పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తిస్థాయిలో కాలువ తవ్వే వరకు తాత్కాలికంగా తవ్వకం ఏర్పాటు చేసుకొని చెరువుకు నీళ వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మామిడాలతో పాటు, మండలంలోని ఇతర గ్రామాలలో ఆయకట్టు చివరి భూములకు సాగునీరు వస్తుందని అందువలన రైతులేవరు ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. చివరి వరకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా మామిడాల పెద్ద చెరువు సమీపంలోనే వడ్డెర కులానికి చెందిన ముత్తం రాజేశ్వరి ఇల్లు లేక గుడిసెలో నివసిస్తుండడాన్ని చూసిన మంత్రి తక్షణమే వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలనిఎం పిడిఓను ఆదేశించారు. అంతేకాక అప్పటివరకు తాత్కాలికంగా నివసించేందుకు 50 వేల రూపాయలుతో ఉండేందుకు షెడ్ లాంటిది ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్ అండ్ డిప్యూటీ ఇంజనీర్ గణేష్,జిల్లా స్థాయి అధికారులు, మండల ఆధికారులు, ఉన్నారు.

# బిఆర్‌యస్ పార్టీ బలోపేతానికి కృషి

## ఎమ్మెల్సీ కోటిరెడ్డి



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : గుర్రంపోడు మండల కేంద్రంలో రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు నూతన బి.ఆర్.యస్ అభిమానుల కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఈ సందర్భంగా కార్యాలయాన్ని కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ బి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, బి.ఆర్.యస్ కార్యకర్తల కోసం కృషి చేస్తానని, ప్రతి ఒక కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.యస్ సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాశం గోపాల్ రెడ్డి, మాజీ యం.పి.పి పోలే రామచంద్రయ్య, రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, తేనెపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగరాజు నాయక్, పోచంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్, తాజా మాజీ బాల్ రెడ్డి, పిట్టలగూడెం గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు సైదిరెడ్డి, వేముల యాదయ్య, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, ఇస్మాయిల్, శ్రీధర్, శ్రీరాములు, మాజీ సర్పంచ్‌లు, మాజీ యం.పి.టి.సి లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసక్తి కలిగిన గుత్తేదారులు పశువుల సంత తైబజారు వేలంను సద్వినియోగం చేసుకోవాలి

## - మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి


## - ఈ నెల 18న ఉదయం 10.30 గంటలకు బహిరంగ వేలము



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆసక్తి కలిగిన గుత్తేదారులు పశువుల సంత, తైబజారు వేలంను సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ప్రతి గురువారము మునుగోడులో నిర్వహించే పశువుల సంత, తైబజారు వేలంను 2025-26 సంవత్సరానికిగాను బహిరంగ వేలం పాటను ఈ నెల 18న మంగళవారం ఉదయం 10.30 గంటలకు మునుగోడు గ్రామ పంచాయతి నందు బహిరంగ వేలము నిర్వహించబడునని పేర్కొన్నారు. వేలములో పాల్గొనదలిచిన గుత్తేదారులు గ్రామపంచాయతికి ఎలాంటి బాకీదారులై ఉండకూడదన్నారు. వేలములో పాల్గొను వారు ఈ నెల 17 సోమవారం సా.గం 5.00 వరకు పశువుల సంతకు రూ.80.000/-లు తైబజార్‌కు 40,000/-లు పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ మునుగోడు పేరు మీద డి.డి.లు తీసి గ్రామ పంచాయతీలో దాఖలు చేసుకోవాలన్నారు. పాటదారుని యొక్క ఫొటోను గ్రామ పంచాయతిలో ఇచ్చి రశీదు పొందిన వారు మాత్రమే వేలములో పాల్గొను టకు అర్హులని తెలిపారు.వేలం పాటను దక్కించుకున్న గుత్తేదారులకు కాంట్రాక్టు కాల పరిమితి 01-04-2025 నుండి 31-03-2026 వరకు వర్తించునన్నారు. పశువు సంత పాట లో పాల్గొను వారు 2025 సంవత్సరములో తహశీల్దార్ నుండి పొందిన రూ.5,00,000/-(ఐదు లక్షలు) సాల్వేన్సి సర్టిఫికేట్ లేదా గ్రామపంచాయతిచే జారీచేయబడిన వాల్యూయేషన్ దృవపత్రమును గ్రామపంచాయతి కార్యల యములో ఒరిజినల్ ధాఖలు చేయవలయునని, సాల్వెన్సీలో పేరుగల వ్యక్తులే పాటలో పాల్గొనుటకు అర్హులు అని పేర్కొన్నారు. సంతకు వచ్చే పశువులకు అమ్మిన కరీదు పైన నూటికి 5/-రూ చొప్పున మేక లేదా గోర్రకు 100/- రూ రహదారి ఫీజు వసూలు చేయాలని తెలిపారు. తైబ జార్ మూటకు 10/- రూ 2,4 చక్రాల బండికి రూ. 10/- సోడా బండికి రూ.10/- వసూలు చేయవలేను కోరారు.వేలం పాటలో పాల్గొను ఆసక్తి కలిగిన గుత్తేదారులు మరిన్ని వివరాలకు మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# ఆలయంలో విశేష పూజలు

## క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది. ఆలయం పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.

## ఆపదలో ఉన్న జర్నలిస్టుకు అండగా నిలిచిన

# మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదాలు

నల్గొండ రూరల్, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న వీడియో జర్నలిస్ట్ ఐతరాజు రవికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందజేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నల్గొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు యరెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ద్వారా 50,000 రూపాయలు రాజుకి అందజేయడం జరిగిందని వారు తెలిపారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజుకు తోటి జర్నలిస్టుల సహకారంతో ప్రెస్‌క్లబ్ తరుపున రూ.25 వేలు అందజేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. గతంలో జిల్లా కేంద్రంలో పర్యటించిన సందర్భాల్లో రాజు విషయాన్ని తోటి వీడియో జర్నలిస్టులతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళామని వారు తెలిపారు. నల్గొండ ప్రెస్‌క్లబ్, తోటి వీడియో జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు హృదయంతో స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఇందుకు కృషి చేసిన మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన దోటి నారాయణ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆదివారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దోటీ నారాయణను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కుంభం చెన్నారెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, గోదల శంకర్ రెడ్డి, తాటికొండ సైదులు, పందుల భాస్కర్, ముప్ప రవీందర్ రెడ్డి, ఖమ్మంపాటి వెంకన్న, నాగరాజులు ఉన్నారు.

